అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు: 7702866885, 9059324231

ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :66 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ 08 సోమవారం డిసెంబర్2025



# ఆంధ్ర కశ్మీర్’లో మంచు ముద్ద

- లంబసింగిలో సరికొత్త పర్యాటక ఉత్సాహం
- అందాలను ఆవిష్కరించిన ప్రకృతి
- రికార్డు స్థాయిలో పర్యాటకుల సందడి
- మైనస్ ఉష్ణోగ్రతలకు అరుదైన స్వాగతం

అక్షరవిజేత ఎడిటర్ డా.బి,అనిల్ కుమార్/ విశాఖపట్నం: విశాఖ ఏజెన్సీలోని మన్యం ప్రాంతంలో ఉన్న లంబసింగి పర్యాటక ప్రియులకు స్వర్గధామంగా మారింది. ఈ ఏడాది చలికాలంలో ఇక్కడి వాతావరణం, హిమాలయాల ప్రాంతాన్ని తలపిస్తూ పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. సాధారణంగా 0శీ సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రతలకు పడిపోయే ఈ ప్రాంతంలో, ఈసారి పొగమంచు, మంచు బిందువులతో కూడిన అద్భుత దృశ్యాలు రికార్డవుతున్నాయి.

**ఎందుకు లంబసింగి వైపు పరుగు?**

తెల్లటి మంచు దుప్పటి ఉదయం 5 గంటల నుంచి 8 గంటల వరకు లోయలన్నీ దట్టమైన పొగమంచుతో కప్పబడి, కశ్మీర్‌ను తలపించేలా అద్భుతమైన దృశ్యాన్ని ఆవిష్కరిస్తున్నాయి.కొండ అంచున సూర్యోదయాన్ని వీక్షించడం ఇక్కడి ప్రధాన ఆకర్షణ. బంగారు రంగు కిరణాలు మంచును చీల్చుకుని వస్తుంటే, ఆ అనుభూతి వర్ణనాతీతం. కాఫీ, మిరియాలు, స్ట్రాబెర్రీ తోటల మధ్య స్వచ్ఛమైన గాలిని పీలుస్తూ ట్రెక్కింగ్‌కు వెళ్లడానికి ఇది సరైన సమయం.లంబసింగికి ప్రత్యేకమైన స్ట్రాబెర్రీ పండ్లను రుచి చూడటం ఇక్కడి ప్రత్యేకత. స్థానిక రైతులు పండించే ఈ పండ్లు పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి.

2



# త్వరలోనే విశాఖలో ఆధునిక సైక్లింగ్ ట్రాక్‌లు

**విశాఖలో ఫుట్‌పాత్‌లు, పచ్చదనంపై ఓ సంస్థ ప్రశంసలు**

**బెంగళూరుతో పోలుస్తూ వైజాగ్‌ను కొనియాడిన సంస్థ**

**నగరంలో సైక్లింగ్ లేన్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖపట్నం నగర అభివృద్ధిపై కీలక ప్రకటన చేశారు. నగరంలో త్వరలోనే ఆధునిక సైక్లింగ్ ట్రాక్‌లను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ‘సివిక్ అపోజిషన్ ఆఫ్ ఇండియా’ అనే సంస్థ ఎక్స్ వేదికగా చేసిన ఓ పోస్టుకు బదులిస్తూ సీఎం ఈ హామీ ఇచ్చారు.విశాఖ నగరంలో పాదచారులకు అనువుగా ఉన్న ఫుట్‌పాత్‌లు, ఆహ్లాదాన్ని పంచే పచ్చదనాన్ని ఆ సంస్థ ప్రశంసించింది. ఈ విషయంలో బెంగళూరు కంటే విశాఖ ఎంతో మెరుగ్గా ఉందని పేర్కొంది. సరైన వసతులు కల్పిస్తే దేశంలో తదుపరి ఐటీ హబ్‌గా ఎదిగే సత్తా విశాఖకు ఉందని అభిప్రాయపడింది. ఇదే స్ఫూర్తితో నగరంలో సైక్లింగ్ లేన్లను కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌లను ట్యాగ్ చేస్తూ కోరింది.



# ధర్మం కోసం హిందువులంతా ఐక్యంగా ఉండాలి

**-హిందూ మతంపై కుట్రలు జరుగుతున్నాయన్న విజయసాయిరెడ్డి**

హిందూ మతంపై కుట్రలు జరుగుతున్నాయని, వాటిని సహించేది లేదని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. డబ్బు ఆశ చూపించి మతమార్పిడులకు పాల్పడే వారికి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.

గత రెండు దశాబ్దాలుగా జరిగిన మతమార్పిడులపై ప్రభుత్వం ఒక కమిటీ వేసి సమగ్ర విచారణ జరపాలని విజయసాయిరెడ్డి డిమాండ్ చేశారు. ప్రలోభాలకు గురిచేసి మతాలను మార్చే ప్రయత్నాలను అడ్డుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. “డబ్బు ఆశ చూపి మతం మార్చాలని ప్రయత్నిస్తే, అటువంటి వారికి తగిన రీతిలో బుద్ధి చెప్పి గుణపాఠం నేర్పిద్దాం” అని ఆయన స్పష్టం చేశారు.దేశం



కోసం, ధర్మం కోసం హిందూ సమాజంలోని అన్ని వర్గాలు ఏకం కావాలని విజయసాయిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ ఐక్యతే భారతదేశానికి అసలైన రక్ష అని, అదే శ్రీరామరక్ష అని ఆయన పేర్కొన్నారు. హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన సూచించారు.

# రూ.610 కోట్ల రిఫండ్‌లు చెల్లించిన ఇండిగో

విమానయాన సంస్థ ఇండిగో ఎదుర్కొంటున్న కార్యకలాపాల సంక్షోభంపై కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ కఠినంగా వ్యవహరించింది. రద్దయిన లేదా తీవ్రంగా ఆలస్యమైన విమానాలకు సంబంధించి ప్రయాణికులకు చెల్లించాల్సిన రిఫండ్‌లను ఆదివారం రాత్రి 8 గంటలలోపు పూర్తి చేయాలని డెడ్‌లైన్ విధించిన సంగతి తెలిసిందే. ఈ ఆదేశాల మేరకు ఇండిగో ఇప్పటివరకు సుమారు రూ. 610 కోట్లను ప్రయాణికులకు రిఫండ్ చేసినట్లు మంత్రిత్వ శాఖ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది.విమానాల రద్దు కారణంగా తమ ప్రయాణాలను రీషెడ్యూల్ చేసుకునే వారి నుంచి ఎలాంటి అదనపు రుసుములు వసూలు చేయరాదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రయాణికులకు తక్షణమే సహాయం అందించేందుకు, రిఫండ్, రీబుకింగ్ సమస్యలను ఆలస్యం లేకుండా పరిష్కరించేందుకు ప్రత్యేక సహాయక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది.ప్రభుత్వ జోక్యంతో ఇండిగో పనితీరు క్రమంగా మెరుగుపడుతోందని, విమానాల షెడ్యూల్స్ సాధారణ స్థితికి చేరుకుంటున్నాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది. శుక్రవారం 706 విమానాలు నడపగా, శనివారానికి ఆ సంఖ్య 1,565కు పెరిగింది. ఆదివారం చివరి నాటికి 1,650కి చేరుకునే అవకాశం ఉందని అంచనా వేసింది. ఇతర దేశీయ విమానయాన సంస్థల కార్యకలాపాలు సజావుగా పూర్తి సామర్థ్యంతో నడుస్తున్నాయని తెలిపింది.ఇండిగో విమానాల రద్దుతో పెరిగిన డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని టికెట్ ధరలు అమాంతం పెరగడంతో, ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని ధరలపై పరిమితి విధించింది. ఈ చర్యతో ప్రభావిత మార్గాల్లో ఛార్జీలు అదుపులోకి వచ్చాయని పేర్కొంది. అదేవిధంగా, ప్రయాణికుల నుంచి వేరుపడిన లగేజీని 48 గంటల్లోగా గుర్తించి అందజేయాలని ఆదేశించగా, శనివారం నాటికి 3,000 బ్యాగులను ఇండిగో డెలివరీ చేసింది. ఢిల్లీ, ముంబై, బెంగళూరు సహా ప్రధాన విమానాశ్రయాల్లో పరిస్థితులు సాధారణంగా ఉన్నాయని, కార్యకలాపాలు సజావుగా సాగుతున్నాయని ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్లు ధృవీకరించారు.ప్రభుత్వ వేగవంతమైన చర్యలతో దేశవ్యాప్తంగా విమానయాన కార్యకలాపాలు వేగంగా స్థిరపడుతున్నాయని, పూర్తిస్థాయిలో సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు పర్యవేక్షణ కొనసాగుతుందని మంత్రిత్వ శాఖ హామీ ఇచ్చింది.




# పవన్ కల్యాణ్ కు ‘అభినవ కృష్ణ దేవరాయ‘ బిరుదు ప్రదానం చేసిన ఉడుపి పీఠాధిపతి

**-ఉడుపి పుట్టిగే మఠంలో పవన్ కల్యాణ్‌కు ‘అభినవ కృష్ణ దేవరాయ‘ బిరుదు**

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు అరుదైన గౌరవం లభించింది. ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఉడుపిలో ఆయనకు ‘అభినవ కృష్ణ దేవరాయ‘ అనే బిరుదును ప్రదానం చేశారు. కర్ణాటకలోని ఉడుపి పర్యాయ పుట్టిగే శ్రీకృష్ణ మఠం ఆధ్వర్యంలో నిర్వహించిన బృహత్ గీతోత్సవ కార్యక్రమంలో మఠాధిపతి శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ ఈ బిరుదును పవన్ కల్యాణ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, భగవద్గీత ప్రాముఖ్యత, ధర్మం, తన రాజకీయ ప్రయాణం గురించి కీలక వ్యాఖ్యలు చేశారు.ఈ కార్యక్రమానికి తాను ఉప ముఖ్యమంత్రిగానో, ప్రజాసేవకుడిగానో రాలేదని, ధర్మాన్ని అన్వేషించే ఒక వినయపూర్వక సాధకుడిగా మాత్రమే వచ్చానని పవన్ స్పష్టం చేశారు. సరైన పాలన, సేవ, బాధ్యతలతో కూడిన ప్రతి చర్యే నిజమైన నాయకత్వానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికలకు ముందు తాను కూడా అర్జునుడిలాంటి సందిగ్ధతను ఎదుర్కొన్నానని గుర్తుచేసుకున్నారు. వ్యక్తిగత



ప్రయోజనాల కంటే రాష్ట్ర సమగ్ర శ్రేయస్సే ముఖ్యమని, ధర్మాన్ని అనుసరించే కేవలం 21 స్థానాలకే పరిమితమయ్యానని వివరించారు.భగవద్గీత అనేది కేవలం ఒకసారి చదివి, ఎర్ర వస్త్రంలో చుట్టి పూజాగదిలో పెట్టే గ్రంథం కాదని పవన్ అన్నారు. జీవితంలో ఎదురయ్యే ప్రతి నిర్ణయంలో, ప్రతి గందరగోళంలో, ప్రతి అంతర్గత పోరాటంలో గీత మనతోనే నడుస్తుందని, మన కురుక్షేత్రాల్లో స్థిరమైన తోడుగా నిలుస్తుందని తెలిపారు. నేటి తరం యువత నిరంతరం సమాచార వెల్లువ, కెరీర్ ఒత్తిడి, గుర్తింపు సంక్షోభం, వైఫల్య భయాలు వంటి ఆధునిక కురుక్షేత్రాలను ఎదుర్కొంటోందని, వారికి అత్యంత అవసరమైన మానసిక బలం, భావోద్వేగ నిలకడను గీత అందిస్తుందని అభిప్రాయపడ్డారు.మన కర్మభూమి ఎన్నో దండయాత్రలను తట్టుకుని నిలబడింది ఆయుధాలు లేదా సంపదతో కాదని, ధర్మాన్ని సజీవంగా ఉంచిన గ్రంథాలు, సంప్రదాయాలు, సాధువులు, పవిత్ర సంస్థల వల్లేనని పవన్ ఉద్ఘాటించారు. ఐన్‌స్టీన్ నుంచి ఓపెన్‌హైమర్ వరకు ఎందరో ప్రపంచ మేధావుల ఆలోచనలను గీత శతాబ్దాలుగా ప్రభావితం చేస్తోందని గుర్తు చేశారు.ఉడిపి వంటి పుణ్యక్షేత్రాల్లో ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులు సమావేశమైనప్పుడు ‘వసుధైక కుటుంబం‘ అనే ప్రాచీన భారతీయ దార్శనికతకు జీవం పోస్తారని, ఇదే నేడు ప్రపంచానికి భారత్ అందిస్తున్న సందేశమని వివరించారు. జగద్గురు మధ్వాచార్యుల శాశ్వత వారసత్వం ద్వారా మన ఆధ్యాత్మిక సంపదను కాపాడిన వారిని స్మరించుకోవాలని పిలుపునిచ్చారు

# తాగునీటి పరీక్షా కిట్టు.. వినియోగిస్తే ఒట్టు?

## - గ్రామ పంచాయతీలలో దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్న నీటి కిట్లు

– విజయనగరం:ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు సరఫరా చేసిన తాగునీటి పరీక్ష కిట్లు వినియోగించకపోవడంతో గ్రామస్థులకు సరఫరా అవుతున్న తాగునీరు సురక్షితమేనా అన్న సందేహం కలుగుతోంది. ప్రతి మనిషికి స్వచ్ఛమైన నీటిని స్థానిక సంస్థలు అందించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. ఆచరణలో అది ఎక్కడా అమలు కావడం లేదు. జిల్లాలో 777 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. పంచాయతీలకి నదులు , బోరువెల్ ద్వారా సేకరించిన నీటిని ఓహెచ్ఎర్ ద్వారా గ్రామాలకు సరఫరా చేస్తుంది. దీంతోపాటు గ్రామీణ రక్షితనీటి సరఫరా శాఖ కూడా సమగ్ర రక్షిత నీటి పథకం నుంచి కూడా కొన్ని గ్రామాలకు తాగు నీరు పంపిణీ చేస్తుంది. గ్రామ పంచాయతీ సరఫరా చేసే తాగునీటిలో ఉండే గాఢత, క్షారశాతం, బురద, మడ్డి పరిశీలనతోపాటు క్లోరిన్, ఫ్లోరైడ్ పరిమాణం లెక్కించేందు కోసం ప్రభుత్వం పంచాయతీలకు నీటి కిట్లు సరఫరా చేసింది. సచివాలయం ఇంజినీరింగు సహాయకులు ట్యాంకుల వద్ద,చివరి కుళాయి నుంచి నీటిని సేకరించి వాటి స్వచ్ఛతను నిర్ధారించాల్సి ఉంది. కానీ నీటి కిట్లను సక్రమంగా వినియోగించకపోవడంతో గ్రామస్థులకు కలుషితమైన నీరే దిక్కవుతోందన్న విమర్శలు వినవస్తున్నాయి.ఎలా వినియోగించాలో తెలియక..: నదీ తీర గ్రామాలలో నీటి లభ్యత ఉన్న ప్రదేశాలలో బోర్లు వేసి గ్రామ పంచా యతీలు తాగు నీరు సరఫరా చేస్తున్నాయి. నీటిని పరీక్షించేందుకు ప్రభుత్వం పంపిణీ చేసిన నీటి కిట్లు కనీసం వాడిన దాఖలాలు లేవు. ఇంజనీరింగు సహాయకులకు వీటిని ఎలా ఉపయోగించాలో తెలియని పరిస్థితి.పర్యవేక్షణ శూన్యం: నీటి నాణ్యత తెలుసుకునేందుకు కిట్లు సరఫరా చేసిన ప్రభుత్వం అవి పంచాయతీలు ఉపయోగిస్తు న్నాయా... లేదా.. అన్న విషయాన్ని పట్టించుకోవడం లేదు. గ్రామాల్లో సరఫరా చేస్తున్న నీటిని తీసుకుని హైడ్రోజన్ క్లోరైడ్ రసాయనాన్ని కలిపి నీటి పరీక్ష నిర్వహించాలి. అనంతరం హెచ్–2ఎస్ పరికరాల్లో నీటిని నింపి 24 గంటలపాటు పరీక్షించాలి. నీరు నలుపు రంగులో ఉంటే తాగేందుకు పనికిరాదని నిర్ధారిస్తారు. పర్యవేక్షణ లేక కిట్లలోని రసాయనాలకు కాలం చెల్లడంతో వాటిని అటకెక్కించారు. గ్రామాలకు ఆర్ డబ్ల్యూఎస్ శాఖ సహాయక ఇంజినీరు వచ్చిన సందర్భాలలోనే తాగునీటి పరీక్షలు చేస్తున్నారు. మిగిలిన దినాల్లో క్లోరినేషతోనే సరిపెడుతున్నారు.

# నేడు కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## - మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి- జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి



– విజయనగరం:సోమవారం ఉదయం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం - పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కార్యక్రమం జరుగుతుందని, అన్ని శాఖల జిల్లా అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని చెప్పారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోను చెక్ చేసుకోవచ్చన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో అందజేస్తున్నామని, ఎండార్స్మెంట్ ను రిజిస్టర్ పోస్ట్ ద్వారా సంబంధిత చిరునామాకు పంపిస్తున్నామని చెప్పారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రకటనలో కోరారు.

మండలాల్లోనూ పిజిఆర్ఎస్ మండలాలు, మున్సిపాలిటీల్లో కూడా పీజీఆర్ఎస్ కార్యక్రమం జరుగుతుందనీ, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

**కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి**

అర్జీదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలనువినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్కు కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ను సంప్రదించవచ్చని సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# స్కబ్ టైఫస్ వ్యాధిపై ఆందోళన వద్దు

## - గుర్తించిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సతో నయమవుతుంది- జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్



– విజయనగరం: జిల్లాలో స్క్రబ్ టైఫస్ వ్యాధిపై ప్రజల్లో అనవసరమైన ఆందోళన లేకుండా పూర్తి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి అధికారులకు, ప్రజలకు సూచించారు. స్క్రబ్ టైఫస్పై సమగ్ర సమాచారం అందించిన కలెక్టర్ ప్రజలకు జాగ్రత్తలు, లక్షణాలు, చికిత్స గురించి తెలియజేశారు.మైట్స్ అనే చిన్న పురుగులు కరిచినప్పుడు వచ్చే జ్వర వ్యాధినే స్క్రబ్ టైఫస్ అంటారని, ఈ వ్యాధిని సమయానికి గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు.సాధారణ లక్షణాలైన అకస్మాత్తుగా వచ్చే అధిక జ్వరం, తీవ్రమైన తలనొప్పి, శరీర నొప్పులు, అలసట, కళ్లు ఎర్రబడ్డట్టు కనిపించడం, దగ్గు, శ్వాసలో స్వల్ప ఇబ్బందివాంతులు, పొట్టలో అసౌకర్యం అనిపిస్తే వెంటనే చికిత్స తీసుకోవాలని సూచించారు.కాటు వచ్చిన చోట చిన్న నల్ల మచ్చ లేదా గాయం లాంటి బొట్టు కనిపించడం జరుగుతుందని, ఇది దుస్తుల కింద ఉండే భాగాల్లో ఎక్కువగా కనిపిస్తుందని,సాధారణంగా నొప్పి ఉండదని తెలిపారు. శరీరంపై ఎర్రబడ్డ దద్దుర్లు, లింఫ్ నోడ్స్ వాపుఆహారం తినాలనిపించకపోవడం లాంటివి కూడా ఉంటాయని తెలిపారు.తగ్గని అధిక జ్వరం, శ్వాసలో ఇబ్బంది, మతిమరుపు, గందరగోళం, మూత్రం తగ్గడంలాంటివి సంబవిస్తే వెంటనే దగ్గర్లోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి పరీక్ష చేయించుకుని అక్కడ అందించే ఉచిత మందులతో పూర్తిగా నయమవుతుందని కలెక్టర్ స్పష్టం చేసారు.గుర్తించిన వెంటనే వైద్యసేవలు పొందితే స్క్రబ్ టైఫస్ పూర్తిగా నయం అవుతుందని, ఈ వ్యాధి భయపడాల్సినది కాదని, జాగ్రత్తలు పాటించడం, లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించడం చాలా ముఖ్యం అని కలెక్టర్ సూచించారు.అలాగే గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది, వైద్య ఆరోగ్యసిబ్బంది గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని, అనుమానాస్పద లక్షణాలు ఉన్న వారిని వెంటనే పీహెచ్ సి, సి హెచ్ సి కి తరలించి చికిత్స అందించాలని ఆదేశించారు.

# ఏడాదిలో...45,268మందిపై కేసులు నమోదు

## - రహదారి ప్రమాదాల నియంత్రణకు జిల్లా పోలీస్ యంత్రాంగం చర్యలు




– విజయనగరం: జిల్లాలో రహదారి భద్రతకు ప్రాధాన్యత కల్పించి, భద్రత చర్యలు చేపట్టాలని, ప్రజలకు రహదారి భద్రత పట్ల అవగాహన కల్పించాలని అధికారులను జిల్లా ఎస్పీ ఎ. ఆర్. దామోదర్ డిసెంబర్ 7న ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ – జిల్లాలో రహదారి ప్రమాదాలను నియంత్రించుటలో భాగంగా భద్రత చర్యలను చేపట్టాలన్నారు. ఇందులో భాగంగా వాహనదారులకు రహదారి భద్రతపట్ల అవగాహన కల్పించాలన్నారు. వాహనదారులు వాహనం యొక్క అన్ని డాకుమెంట్స్ కలిగి ఉండాలి, ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించే విధంగా చూడాలని, హెల్మెట్ ధరించడం వలన కలిగే ప్రయోజనాలను, ప్రమాదా లు జరిగినప్పటికీ స్వల్ప గాయాలతో ఎలా ప్రాణాలతో భయటపడవచ్చునో ద్విచక్ర వాహనదారులకు వివరించాలన్నారు. ప్రతీ రోజూ విజిబుల్ పోలీసింగును నిర్వహించాలని, వాహన తనిఖీలు చేపట్టి, ప్రజలకు, వాహనదారులకు రహదారి భదత, మోటారు వాహన చట్టం గురించి అవగాహన కల్పించాలన్నారు. ప్రమాదాలను నియంత్రించుటలో భాగంగా విస్తృతంగా డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు, కేసులు నమోదు చేసి వారిని జైలుకు పంపించే విధంగా చర్యలు చేపట్టాని అధికారులకు ఆదేశాలు జారిచేశారు. అంతేకాకుండా, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించే వారిపై ఓపెన్ డ్రింకింగు కేసులు నమోదు చేయాలన్నారు. రహదారి ప్రమాదాల నియంత్రణలో భాగంగా ప్రతీ పోలీసు స్టేషను పరిధిలో బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాలు జరగకుండా బ్లాక్ స్పాట్కు ఇరువైపుల కాషనరీ బోర్డులను ఏర్పాటు చేయడం, వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు స్టాపర్లు, డ్రమ్ములు ఏర్పాటు చేసి, రాత్రి సమయాల్లో వాహనదారులకు కనిపించే విధంగా రేడియం స్టిక్కర్లు అతికించాలన్నారు. బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలుపై ఇతర లైన్ డిపార్టుమెంట్స సహకారంతో నివేదిక తయారు చేసి తన కార్యాలయంకు పంపితే, వాటిని కలెక్టరు గదృష్టికి తీసుకొని వెళ్ళి, రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు చర్యలు చేపడతామని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. రహదారి ప్రమాదాల నియంత్రణకు చేపట్టిన ఎన్ఫోర్సుమెంటు వర్కులో భాగంగా ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు హెల్మెట్ ధరించని ద్విచక్రవాహనదారులపై 19,077 కేసులు, సెల్ ఫోను వినియోగిస్తూ వాహనాలను నడిపే వారిపై 2370 కేసులు, మైనర్లు వాహనాలను నడిపిన కారణంగా వాహన యజమానులపై 1020 కేసులు, డ్రంకన్ డ్రైవ్ చేసి పట్టుబడిన వారిపై 5510 కేసులు, గడిచిన 20 రోజులలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 45 మందికి జైలు శిక్ష కూడా పడిందన్నారు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై 17,246 కేసులు నమోదు చేసామని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు.

# ఆంధ్ర కశ్మీర్'లో మంచు ముద్ద

**పర్యాటకులు తప్పక చూడవలసినవి**

ఆకర్షణ స్థలం ప్రత్యేకత వ్యు పాయింట్ సూర్యోదయాన్ని వీక్షించడానికి ఉత్తమ ప్రదేశం.కొత్తపల్లి జలపాతం అటవీ ప్రాంతంలో ప్రశాంతమైన జలధార.
తారువ రిజర్వాయర్ ప్రశాంతమైన వాతావరణంలో బోటింగ్ సౌకర్యం.
భీమునిపాతం సాహసయాత్ర (ట్రెక్కింగ్)కు అనువైన ప్రాంతం.
ప్రయాణీకులు ముందస్తు బుకింగ్ చేసుకోవాలి వారాంతాల్లో రద్దీ ఎక్కువగా ఉన్నందున, టెంట్లు/గదులు ముందే బుక్ చేసుకోవడం మంచిది.రాత్రి, ఉదయం వేళల్లో ఉష్ణోగ్రతలు బాగా పడిపోతున్నాయి, కాబట్టి వెచ్చని దుస్తులు, కంబళ్లు తప్పనిసరిగా వెంట తీసుకువెళ్లాలి. ఘాట్ రోడ్డు ప్రయాణం కాబట్టి, సూర్యాస్తమయం (సాయంత్రం 6 గం. తర్వాత) తర్వాత నెమ్మదిగా, జాగ్రత్తగా ప్రయాణించాలి.ప్రకృతి ప్రేమికులకు, సాహస యాత్రికులకు లంబసింగి ఒక మరపురాని అనుభవాన్ని అందిస్తోంది!

# బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా అప్పలచారి

– నెల్లిమర్ల:
బిజెపి మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా దంతినాడ అప్పలచారి నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం ఆదివారం ఆదేశాల జారీ చేసింది. అప్పలచారి బిజెపి మండల అధ్యక్షులుగా, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా, నేషనల్ కౌన్సిల్ మెంబరుగా సేవలందించారు. సీనియర్ నాయకులుగా పార్టీకి చేసిన సేవలుకు గాను ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు. ఆయన మాట్లాడుతూ ఓబీసీల అభివృద్ధితోపాటు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.

# దుర్గమ్మ దర్శనానికి మూడోసారి సైకిల్ యాత్ర

– నెల్లిమర్ల:
మండలంలోని ఒమ్మి, అలుగోలు గ్రామానికి చెందిన భవానీ భక్తులు అంబళ్ల అప్పలనాయుడు, కోరాడ గోవర్ధన్ అనే భవాని మాలదారులు విజయవాడ అమ్మవారి దర్శనానికి మూడోసారి సైకిల్ యాత్ర చేపట్టారు. ఇంద్రకీలాద్రి పై ఉన్న కనకదుర్గమ్మ దర్శనానికి సైకిల్ పై ఆదివారం ఒమ్మి గ్రామంలో వారు బయలుదేరారు. 41 రోజులు భవాని అమ్మవారి దీక్ష పూర్తియిన సందర్భంగా ఇరుముడితో విజయవాడకు సైకిల్ యాత్ర ప్రారంభించారు. గ్రామానికి చెందిన గురుస్వామి కురిమినేని నారాయణరావు గురుస్వామి ఆధ్వర్యంలో యాత్రకు బయలుదేరి వెళ్లారు. ఇప్పటికే రెండుసార్లు అమ్మవారి సన్నిధికి సైకిల్ పై వెళ్లామని ఇప్పుడు మూడోసారి వెళు తున్నట్లు భక్తులు తెలిపారు.

# రామతీర్థంలో సహస్ర స్లోకి రామాయణ పారాయణం

– నెల్లిమర్ల:
పవిత్ర పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి దేవస్థానంలో ఆదివారం భగవత్ రామానుజ దాస బృందంతో సహస్ర శ్లోకి రామాయణ పారాయణం నిర్వహించారు. ముందుగా యాగశాలలో సుందరకాండ హవనం చేపట్టారు. అలాగే ఉత్సవమూర్తిలకు వైభవంగా నిత్య కల్యాణం నిర్వహించారు. తరువాత భగవత్ రామానుజ దాస బృందం సభ్యులు అందాల రాజ గోపాలాచార్యులు ఆధ్వర్యంలో 72వ సహస్ర స్లోకి రామాయణం, 70వ అవృత్తి పారాయణం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అలాగే స్వామివారిని విశేషంగా పూలదండలతో అలంకరణ చేశారు. కార్యక్రమాలను ఆలయ సహాయ కమిషనర్ వై శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

# కొండ చిలువ హతం

– పూసపాటిరేగ:మండల కేంద్రం పూసపాటిరేగ గ్రామంలోని రాజ వీధిలో ఎన్టీఆర్ విగ్రహం సమీపంలో భారీ కొండచిలువ ప్రత్యక్షమైంది.దేనికి చూసిన స్థానికులు భయభ్రాంతులకు గురై హతమర్చారు. ఈ కొండ చిలువ మేర సుమారు 9 అడుగులు పొడవు ఉంటుందని తెలిపారు.

# నవరి 2నుండి రెల్లివలసలో క్రికెట్ టోర్న్ మెంట్

– పూసపాటిరేగ: మండలంలోని రెల్లివలస గ్రామంలో వర్ధన్ లే అవుట్ గ్రౌండ్లో ఐపీల్ తరహాలో ఆర్ పీ ఎల్ (రెల్లివలస ప్రీమియర్ లీగ్) క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఈ టోర్నమెంట్లో రెల్లివలస, చల్లవానితోట గ్రామాలకు చెందిన 104 మంది ప్లేయర్లు పాల్గొననున్నారు. మొదటగా 8 ఫ్రాంచైజీలు రిజిస్ట్రేషన్ చేసుకుని, ఒక్కో టీం(బృందానికి)13 మంది చొప్పున మొత్తం 104 మంది ప్లేయర్లను వేలం పాటలో కొనుగోలు చేసుకున్నారు. ఈ టోర్నీ జనవరి 2 వ తేదీన ప్రారంభమయి సంక్రాంతి రోజున ఫైనల్ మ్యాచ్ తో ముగియనుంది. విజేతలకు ట్రోపీలతో పాటు విన్నరుకి 20 వేల రూపాయలు, రన్నరుకి 10 వేల రూపాయలు ప్రైజ్ మనీతో పాటు బెస్ట్ బ్యాటర్, బెస్ట్ బౌలర్ విభాగాల్లో కూడా ట్రోపీలు ఇవ్వడం జరుగుతుంది. ఇదివరకు జరిగిన 5 సీజన్లు విజయవంతం కావడంతో , వచ్చే నెల నుండి ప్రారంభం కానున్న ఈ 6వ సీజన్ కూడా అదే ఉత్సాహంతో కొనసాగనుందని నిర్వాహకులు వెల్లడించారు.స్పాన్సర్లు, ఫ్రాంచైజర్లు, ప్లేయర్లు, గ్రామస్థుల సహకారంతో విజయవంతం చేయడానికి కృషి చేస్తామని నిర్వాహకులు శ్రీను, రాజేష్ తెలిపారు.

# జరజాపు పేటలో ట్రాన్స్ఫార్మర్ వైర్ చోరీ

– నెల్లిమర్ల: నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేట జగనన్న లేఅవుట్లో ఇటీవల ఏర్పాటు చేసిన రెండు విద్యుత్ 16కేవీ ట్రాన్స్ఫార్మర్లలోని కాపర్ వైర్ ను ఆగంతకులు చోరీ చేశారు, మిగతా ఐరెన్ సామగ్రి, బాక్సులు అక్కడే వదివేశారు.ఈ విషయాన్ని స్థానికులు గుర్తించి, జరజాపుపేట గ్రామపెద్ద, నెల్లిమర్ల నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావుకు తెలియజేసారు.వెంటనే వైస్ చైర్మన్ రామారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నెల్లిమర్ల పోలీసులు కేసు నమోదు చేసి( క్రైమ్ నెంబర్ 173) దర్యాప్తు ప్రారంభించారు. యస్.ఐ. బి. గణేష్,వారి సిబ్బందితో ఆదివారం ఉదయం సంఘటన స్థలానికి చేరుకొని, చోరీ జరిగిన ప్రదేశాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దొంగలు ట్రాన్స్ఫార్మర్ విప్పి అందులో ఉన్న విలువైన రాగి తీగలను చోరీ చేసినట్లు గుర్తించారు. స్థానిక పెద్దలు, కాలనీవాసులు, లైన్మెన్ నుండి స్టేట్మెంట్ తీసుకొన్నారు.స్థల పరిశీలనలో ఎ.యస్.ఐ. రమణమూర్తి ,పోలీసులతో పాటు నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, నాగవంశం మాజీ డైరెక్టర్ మద్దిల వాసు,18,19 వార్డుల కౌన్సిలర్ ప్రతినిధులు తుమ్మ్మ నారాయణమూర్తి, నల్లి శివ ప్రసాద్, గ్రామ మాజీ మెంబర్ మద్దిల వెంకటరమణ, బి.సి.కాలనీ పెద్దలు కనకల హైమావతి, జగనన్న కాలనీ లబ్ధిదారులు, జూనియర్ లైన్మెన్ విద్యాసాగర్ తదితరులు ఉన్నారు

# పేదల ఆరోగ్యమే కూటమిప్రభుత్వ తొలి ప్రాధాన్యత : ప్రత్తిపాటి

**- ప్రజలకు ఉచిత వైద్యసేవలు అందించడాన్ని ప్రత్తిపాటి ఫౌండేషన్ వరంగా భావిస్తోంది-వినికిడి సమస్యల రహిత నియోజకవర్గమే లక్ష్యంగా చెవిటి, మూగవారికి ఉచిత వైద్య శిబిరం**

**- వైద్య పరీక్షలతో పాటు.. రూ.20వేల లోపు విలువైన వినికిడి పరికరాలు ఉచితంగా అందజేత**

**- ప్రత్తిపాటి ఫౌండేషన్, దీన్ దయాళ్ శ్రవణ్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన 39వ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.**

చిలకలూరిపేట అక్షర విజేత

పేదల ఆరోగ్యరక్షణకోసం అందించే ఉచిత వైద్యసేవలే తమకు, తమ ప్రభుత్వానికి ఎక్కువ సంతృప్తి నిస్తాయని, ప్రజారోగ్య రక్షణే ప్రభుత్వ తొలి ప్రాధాన్యతని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపుమేరకు పీ-4 కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛంద సంస్థలు. ప్రముఖ వైద్యుల సహాయ సహకారాలతో పేద, మధ్య, దిగువ తరగతి వర్గాలకు నాణ్యమైన వైద్యసేవల్ని ఉచితంగా అందించడాన్ని ప్రత్తిపాటి ఫౌండేషన్ తమకు దక్కిన వరంగా భావిస్తోందన్నారు. కూటమిప్రభుత్వం త్వరలోనే సంజీవని పేరిట రాష్ట్రంలోని అన్ని కుటుంబాలకు నాణ్యమైన వైద్యసేవలు అందించేలా వినూత్న ఆరోగ్యపథకం ప్రారంభించనుందన్నారు. రూ.20 లక్షల విలువైన వైద్యసేవల్ని ఉచితంగా పొందే అవకాశం కల్పిస్తోందన్నారు.

ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దీన్ దయాళ్ శ్రవణ్ సంస్థ సహకారంతో స్థానిక ప్రత్తిపాటి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన 39 వ వైద్య శిబిరాన్ని ప్రత్తిపాటి ఆదివారం ప్రారంభించారు. చెవిటి, మూగ సమస్యలతో బాధపడేవారికి ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి, అవసరమైన పరికరా లను కూడా ఉచితంగా అందించే సువర్ణావకాశాన్ని వినికిడి సమస్యలతో బాధపడేవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

**త్వరలోనే క్యాన్సర్ వ్యాక్సినేషన్ శిబిరం .. రూ.5,200 విలువైన వ్యాక్సిన్ అందించనున్నాం**

వినికిడి రహిత చిలకలూరిపేట నియోజకవర్గమే లక్ష్యంగా ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈరోజు నిర్వహించిన వైద్య శిబిరంలో 1600 మంది రిజిస్టర్ చేయించుకున్నారని, ఇప్పటివరకు రాష్ట్రంలో నిర్వహించిన శిబిరాల్లో ఎక్కడాలేని విధంగా అధికసంఖ్యలో వినికిడి సమస్యలతో బాధపడేవారు కార్యక్రమానికి వచ్చారన్నారు. శిబిరానికి వచ్చినవారికి రూ.1000 నుంచి రూ.20,000 విలువగల వినికిడి యంత్రాల్ని ఉచితంగానే అందచేస్తున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. ముఖ్యంగా చిన్నారులకు రూ.20వేల కంటే ఎక్కువ విలువైన పరికరాలు అవసరమైతే. సీఎం.ఆర్.ఎఫ్ ద్వారా అందించే వెసులుబాటు కల్పించామన్నారు. ఈ నెలలోనే త్వరలో క్యాన్సర్ వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపట్టనున్నట్టు చెప్పిన ప్రత్తిపాటి.. రూ.5,200 విలువైన వ్యాక్సిన్ ను క్యాన్సర్ బాధితులకు అందచేస్తామన్నారు. ఈ క్యాన్సర్ వ్యాక్సినేషన్ శిబిరాన్ని ప్రత్తిపాటి ఫౌండేషన్, ఇన్నర్ వేర్ క్లబ్ సంయుక్తంగా నిర్వహించనున్నట్టు ప్రత్తిపాటి తెలిపారు.

**17 నెలల్లో రూ.12 కోట్లకు పైగా సీఎం.ఆర్.ఎఫ్ సాయం అందించాం**

ఎన్టీఆర్ వైద్య సేవ కింద అందించే వైద్యసేవలు కాకుండానే ఈ 17 నెలల్లో నియోజకవర్గ వ్యాప్తంగా రూ.12 కోట్లకు పైగా



సీఎం.ఆర్.ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) సాయం లబ్ధిదారులకు అందించినట్టు ప్రత్తిపాటి చెప్పారు. ఇకపై ప్రతినెలా నియోజకవర్గంలో ఎక్కడో ఒకచోట ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తామని, అలానే ప్రతి 2 నెలలకోసారి క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నివారణ వైద్య సేవల నిమిత్తం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు.

కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, నిర్వాహకులు రామాంజనేయులు, కంచర్ల శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ,



మురకొండ మల్లిబాబు, షేక్ మస్తాన్ వలి, ముల్లా కరీముల్లా, కొత్త కోటేశ్వరరావు , మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం సేకరణ వేగవంతం చేయాలి

**అధికారులకు జాయింట్ కలెక్టర్ ఆదేశం**

తాడేపల్లిగూడెం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం సేకరణ ను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పెంటపాడు మండలం వెస్ట్ విప్పర్రు లోని రైతు సేవా కేంద్రాన్ని శనివారం అయినా సందర్శించారు. రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. దిగుబడి ఎలా వస్తుంది, రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ ఎలా జరుగుతోంది, గన్ని సంచులు లభ్యతలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగారు. ధాన్యం సేకరణ చేసిన తరువాత డబ్బులు రైతులు ఖాతాల్లో 48 గంటలలో పడుతున్నాయా అని ఆరా తీశారు. కౌలు రైతులు అకౌంట్లో ధాన్యం డబ్బులు పడుతున్నాయా అని అడుగుగా సీ సీ ఆర్ సి కార్డులు ఉన్న కౌలు రైతులకు డబ్బులు పడుతున్నాయని, గన్ని సంచులు సకాలంలో అందిస్తున్నారని, దిగుబడులు తక్కువ వచ్చిన అధికారులు సహకారం వల్ల ఇబ్బందులు ఏమీ లేవని రైతులు చెప్పారు

అనంతరం గన్ని సంచులు నమోదు రిజిస్టర్ ను, తేమశాతం చూసే పరికరాలను పరిశీలించారు. ధాన్యం తేమశాతం చూడక ముందు, తరువాత నమూనాలను పరిశీలించారు. టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయా రైతులు తీసుకు వెళు తున్నారా అని సహకార శాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. రైతులు తీసుకువెళ్లిన టార్పాలిన్లు వివరాలను రిజిస్టర్ రాసుకుని వారి అవసరం తీరగానే తిరిగి తీసుకోవాలని అన్నారు. గన్ని సంచులు తూకం, ట్రక్కులు రవాణా, మిల్లులకు తరలింపు దిగుమతులు వంటి అంశాలలో సంపూర్ణ సమన్వయం ఉండేలా



చూసుకోవాలని త్వరితగతిన కొనుగోలు పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, సంబంధిత అధికారులకు సూచించారు. మండల వ్యవసాయ శాఖ అధికారి సి హెచ్ రవికుమార్, డీటీలు సీతారత్నం, జయలక్ష్మి, ఎం ఎల్ ఓ రవికుమార్, విలేజ్ అసిస్టెంట్ అజయ్, వీఆర్వో దుర్గా, ఆర్ ఎస్ కె సిబ్బంది, రైతులు ఉన్నారు.

# నాణ్యత ప్రమాణాలు పాటించండి

## జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి



తాడేపల్లిగూడెం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: రహదారుల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సంబంధిత అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ఉంగుటూరు నియోజకవర్గం గణపవరం నుంచి తాడేపల్లి నియోజకవర్గం పెంటపాడు మండలం కే పెంటపాడు మీదుగా వెస్ట్ విప్పర్రు వరకు 50 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన రహదారి పనులను శనివారం ఆయన పరిశీలించారు. రహదారి నిర్మాణానికి మంజూరైన నిధుల వివరాలను ఆయన అధికారులను అడిగారు. రహదారి పనుల్లో మెరుగైన నాణ్యత ప్రమాణాలు పాటించితే ప్రజలకు చక్కటి రవాణా సౌకర్యం కల్పించడానికి అవకాశం కలుగుతుందన్నారు. పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఆర్ అండ్ బి ఏ ఈ బి రవిబాబు సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నారి శ్రీ వేదాంన్షిక ని ఆశీర్వదించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్



గోవిందపురం అక్షర విజేత

చిలకలూరిపేట మండలం గోవిందపురం వాస్తవ్యులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కుప్పాల సాంబశివరావు మనమరాలి ( కుప్పాల రామకోటేశ్వరరావు కుమార్తె) మొదటి జన్మదిన వేడుకలు వారి స్వగృహం వద్ద జరుగుచుండగా ఆ వేడుకలలో పాల్గొని చిన్నారి శ్రీ వేదాంన్షిక ని ఆశీర్వదించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ఈ వేడుకలో వారివెంట నీరుకొండ బసవయ్య , వేజర్ల కోటేశ్వరరావు , జవ్వాది కోటేశ్వరరావు , పమిడి శ్రీనివాసరావు , కుప్పాల గోవిందయ్య , కుప్పగిరి ఏడుకొండలు , కోమటినేని వెంకటేశ్వర్లు, చాపలమడుగు రామకృష్ణలి తదితరులున్నారు

# కరెంట్ సప్లై సకాలంలో పునరుద్ధరించడంతో హర్షం వ్యక్తం చేసిన రైతాంగం..





పల్నాడు జిల్లా గణపవరం అక్షర విజేత

చిలకలూరిపేట నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశానుసారం గణపవరం గ్రామంలోని లిఫ్ట స్కీము కరెంటు సంబంధించిన సాంకేతిక సమస్యలతో నిలిచిపోవడంతో ఎలక్ట్రికల్ ఏడీ ఏఈ వెంటనే స్పందించి మరమ్మత్తులు చేసి సకాలంలో పునరుద్ధరించడంతో నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కి,విద్యుత్ అధికారులకు, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేసిన పెదవల్లి రామారావు మరియు గణపవరం గ్రామ రైతులు..



# మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

## - ఎమ్మెల్యే బొలిశెట్టి



తాడేపల్లిగూడెం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని వాకర్స్ అసోసియేషన్ గ్రౌండ్ లో నారాయణ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన నారాయణ ప్రీమియర్ లీగ్ క్రీడల పోటీలను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ పోటీలకు జిల్లా వ్యాప్తంగా 11 బ్రాంచ్ లు నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. సబ్ జూనియర్ జూనియర్, సినియర్ లెవల్స్ రన్నింగ్ రేస్, డార్జి బాల్, చెస్, లీలే రెస్, కాకో, కబ్బడి, వంటి క్రీడలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు ఒత్తిడి నుండి ఉపశమనాన్ని ఇస్తాయని ఇలాంటి టోర్నమెంట్ లు విద్యార్థులలో టీం స్పిరిట్ నాయకత్వ లక్షణాలను పెంచుతాయని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, బిజెపి నాయకులు నరిసే సోమేశ్వర రావు, జనసేన నాయకులు చాపల రమేష్ , కూటమి నాయకులు నారాయణ విద్యాసంస్థల డీజీఎం రామిరెడ్డి గూడెం స్కూల్ ప్రిన్సిపల్ ఎన్పీ మిగతా బ్రాంచ్ ల పిన్సిపల్స్, ఆర్ ఐ లు, పీఈటీలు, కోఆర్డినేటర్లు ఉపాధ్యాయలు ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.



# సెయింట్ చార్లెస్ హైస్కూల్ లో ఆదివారం వార్షిక స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం






చిలకలూరిపేట అక్షర విజేత

చిలకలూరిపేట పట్టణంలోనీ పెదనందిపాడు రోడ్డు మార్గంలో వున్న సెయింట్ చార్లెస్ హైస్కూల్ లో ఆదివారం వార్షిక స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని హాజరయ్యారు. అలాగే పట్టణ ఎస్సై చెన్నకేశవులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు ప్రతి విద్యార్థి క్రీడలలో కూడా రాణించాలన్నారు. స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగావకాశాలు ఉంటాయన్నారు. క్రీడల వలన మానసిక వికాసం, శారీరక దృఢత్వం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ సుపీరియర్ సిస్టర్ శాంతి, పాఠశాల ప్రిన్సిపాల్ యం.సుప్రియ తో పాటు సమాజ సేవకులు చుక్క విన్సెంట్ పాల్, వ్యాయామ ఉపాధ్యాయులు షేక్ బుడే విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులున్నారు.

# జాతీయస్థాయి టోర్నమెంట్ కు శశి విద్యార్థి ఎంపిక




తాడేపల్లిగూడెం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: తాడేపల్లిగూడెం శశి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి ఎస్ కార్తీక్ జేఎన్టీయూ కాకినాడ నిర్వహించిన సెంట్రల్ జోన్ ఫుట్బాల్ టోర్నమెంట్ ట్రయల్స్ లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. 22వ తేదీ నుండి 28వ తేదీ వరకు కేరళకు చెందిన కాలికట్ యూనివర్సిటీలో నిర్వహించే సౌత్ జోన్ నేషనల్ ఇంటర్ యూనివర్సిటీ ఫుట్బాల్ టోర్నమెంట్లో కార్తీక్ పాల్గొంటాడు. జాతీయస్థాయి పోటీలు ఎంపికైన కార్తీక్ ను శశి విద్యా సంస్థల చైర్మన్ బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ, వైస్ చైర్మన్ మేక నరేంద్ర కృష్ణ, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మహమ్మద్ ఇస్మాయిల్, డీన్స్, హెచ్ ఓ డి లు, అధ్యాపక బృందం, ఫిజికల్ డైరెక్టర్లు బి.సత్యనారాయణ, ఎస్ వెంకటేశ్వర్ రావ్, టి ఉదయరాజు, ఎం విజయలక్ష్మి అభినందించారు.

# చిలకలూరిపేట ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ ఎన్నిక

## -నూతన కమిటీ ఎన్నిక: ముఖ్య అతిథిగా ఏచూరి శివ

చిలకలూరిపేట అక్షర విజేత
చిలకలూరిపేట పట్టణంలోని పొట్టి శ్రీరాములు కాంప్లెక్స్ నందు గల కెమిస్ట్రీ అండ్ డ్రగ్స్ హాల్‌లో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఏపీయూ డబ్ల్యూ జె అనుబంధిత ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల అసోసియేషన్ (%ఝాజువీజీూ%) చిలకలూరిపేట నియోజకవర్గం నూతన కమిటీ ఎన్నిక ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కమిటీ ఎన్నికకు ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు ఏచూరి శివ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

నూతన కమిటీ
నూతనంగా ఎన్నికైన కమిటీలో అధ్యక్షులుగా 10టి వి శ్రీకాంత్, అధ్యక్షులుగా ఉప్పాల సుభాని ఎన్ టి వి, మరియు ప్రధాన కార్యదర్శిగా ఎస్.డి. సిద్ధిక్ ఏ బీ న్ లను ఏచూరి శివ అభినందించారు.

కమిటీ ఏర్పాటుకు సహకరించిన మిత్రులకు ధన్యవాదాలు
ఈ కమిటీ ఏర్పాటుకు సహకరించిన సీనియర్ పాత్రికేయులు ఆంజనేయులు ఐ న్యూస్ ఐ న్యూస్ రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, ఏపీడబ్ల్యూజే పల్నాడు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ అడపా అశోక్ కుమార్, సెక్రెటరీ షేక్ దరియావలిలను ఈ సందర్భంగా అభినందించడం జరిగింది.

నూతన కమిటీకి రాష్ట్ర అధ్యక్షుడి సూచనలు
నూతన కమిటీని ఉద్దేశించి ఏచూరి శివ మాట్లాడుతూ, ఇంకా సభ్యులు ఎవరైనా బయట ఉంటే వారిని కూడా కలుపుకొని ఒకటిగా ముందుకు వెళ్లాలని సూచించారు. తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా, సీనియర్ల సలహాలు తీసుకోవాలని తెలిపారు. ఏవైనా ఇబ్బందులు ఎదురైతే జిల్లా నాయకత్వానికి గానీ, రాష్ట్ర నాయకత్వానికి గానీ తెలియజేయాలని కోరారు. అలాగే, కమిటీ రాష్ట్ర నాయకత్వం, జిల్లా నాయకత్వం ఇచ్చే పిలుపులకు అనుకూలంగా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని దిశానిర్దేశం చేశారు.

ఏచూరి శివకు ఘన సన్మానం
అనంతరం, రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులుగా ఎన్నికై తొలిసారి చిలకలూరిపేటకు వచ్చిన సందర్భంగా ఏచూరి శివను ప్రింట్ మీడియా సభ్యులు, ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు కలిసి శాలువాతో సత్కరించి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.

ఆత్మీయ విందులో పాల్గొన్న సభ్యులు
సన్మానం అనంతరం సభ్యులందరూ కలిసి ఏర్పాటుచేసిన ఆత్మీయ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు ఏచూరి శివ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత చిలకలూరిపేటకి రావడం, ఆయన ఆధ్వర్యంలో ఈ కమిటీని వేయడం, ఆయన్ని ఘనంగా సన్మానించడం చాలా ఆనందంగా ఉందని వ్యక్తం చేశారు. అదేవిధంగా, ఎలక్ట్రానిక్ మీడియా మిగతా సభ్యులను కూడా కలుపుకొని ప్రయాణం చేసే విధంగా చేయాలని నూతన కమిటీకి




సూచనలు చేశారు.
ఈ కార్యక్రమంలో సాక్షి టివి రిపోర్టర్ షేక్ కరీముల్లా (%ంవి%)బిగ్ టీవీ రిపోర్టర్ కళ్యాణ్, రాజ్ టీవీ రిపోర్టర్ గూడూరి సుబ్బు, భారత్ టూడే రిపోర్టర్ శివ,సిటీ 24 /7 రవి, మేఘ 9 టివి రిపోర్టర్ వీరు,ఎపియు డబ్ల్యూ జే పల్నాడు జిల్లా సభ్యులు ప్రసాద్,దీవి దాసు,కోచర్ల చందు, ఎన్.శ్రీకాంత్, మోజేష్ తదితరులు పాల్గొన్నారు

# కులమతాలు.. వర్గ, ప్రాంతీయాభిమానాలకు అతీతుడు శ్రీ పొట్టి శ్రీరాములు: ప్రత్తిపాటి

**- 58 అడుగుల అమరజీవి కాంస్య విగ్రహ ఏర్పాటులో అందరి భాగస్వామ్యం ఉండటం హర్షనీయం**

**- యువనేత రాకేశ్.. రోశయ్య స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నా - శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహ ఏర్పాటు చర్చావేదికలో మాజీమంత్రి ప్రత్తిపాటి.**

చిలకలూరిపేట అక్షర విజేత
కులమతాలు...వర్గాలు..ప్రాంతీయాభిమానానికి అతీతమైన మహోన్నతుడు స్వర్గీయ శ్రీ పొట్టి శ్రీరాములని, ఆయన తెలుగుజాతికోసం చేసిన త్యాగాన్ని, సేవల్ని తెలుగుప్రజలు చిరకాలం గుర్తుంచుకో వాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు.
పట్టణంలోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో రాజధానిలో ఏర్పాటుచేయనున్న శ్రీ పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహ ఏర్పాటుపై శ్రీ పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఆదివారం నిర్వహించిన చర్చావేదికకు ప్రత్తిపాటి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.
కార్యక్రమంలో భాగంగా తొలుత రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండీ రాకేశ్, ఆర్యవైశ్య ప్రముఖులు, కూటమినాయకులతో కలిసి ప్రత్తిపాటి అమరజీవి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, నివాళు లు అర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రత్తిపాటి చిత్రపటానికి ఆర్యవైశ్యులు పాలాభిషేకం చేశారు.

58 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా 58 అడుగుల కాంస్య విగ్రహం..
ప్రత్యేక రాష్ట్రం కోసం 58 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి, మనకంటూ ఒక గుర్తింపును ఇచ్చిన మహానుభావుడు, త్యాగధనుడు శ్రీ పొట్టి శ్రీరాములు 58 అడుగుల కాంస్య విగ్రహంతో పాటు, రాజధాని అమరావతి నడిబొడ్డున పొట్టి శ్రీరాములు స్మృతివనం, మ్యూజియం, లైబ్రరీ ఏర్పాటు చేయడం ప్రజలందరికీ గర్వకారణమని



ప్రత్తిపాటి పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు త్యాగం తెలుగుజాతి ఉనికి ఉన్నంత కాలం నిలిచి ఉంటుందన్నారు. విగ్రహ ఏర్పాటులో రాష్ట్రంలోని ఆర్యవైశ్యుల్ని భాగస్వాముల్ని చేయాలనే మంచి ఆలోచనతోనే ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండీ రాకేశ్ మంచి కార్యక్రమం చేపట్టారని ప్రత్తిపాటి ప్రశంసించారు. విగ్రహ ఏర్పాటుకు భూమిచ్చిన ప్రభుత్వం, నిధులివ్వడం సమస్యకాదని, కానీ మనజాతి గర్వించే మహానాయకుడి ప్రతిమలో అందరి భాగస్వామ్యం.. సహకారం ఉండటం ఆమోదనీయం.. హర్షనీయమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. ఆర్యవైశ్యులు ఐక్యంగా ఉన్నంత కాలం వారి ఎదుగుదలను ఎవరూ అడ్డుకోలేరన్నారు.

రాకేశ్ కూడా రోశయ్య స్థాయికి ఎదగాలి..
రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్, యువనాయకుడు డూండీ రాకేశ్ వ్యక్తిత్వంలో, పనితనంలో తనకు తానే సాటి అని, ప్రత్యేక గుర్తింపుతో ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత లోకేశ్ మన్ననలు పొంది, వారికి ప్రీతిపాత్రమైన వ్యక్తిగా నిలిచాడని ప్రత్తిపాటి కొనియాడారు. మాజీ ముఖ్యమంత్రి వర్యులు కొణిజేటి రోశయ్య తనను ఎంతగానో అభిమానించేవారన్న ప్రత్తిపాటి..పార్టీలకు



అతీతంగా ప్రజలకోసం ఆయన స్పందించే తీరు ఎప్పటికీ మరువలేనిదన్నారు. తానెప్పుడు వెళ్లి కలిసినా.. పుల్లారావు అడిగే ప్రతి పని చేయమని అధికారులకు చెప్పేవారని ఈ సందర్భంగా ప్రత్తిపాటి గతానుభవాల్ని గుర్తుచేసుకున్నారు. ఆయన స్థాయికి డూండీ రాకేశ్ ఎదగాలని ఆకాంక్షిస్తున్నానని, అది కష్టమైనా రాకేశ్ సాధిస్తాడనే నమ్మకం తనకుందని ప్రత్తిపాటి చెప్పారు. రాకేశ్.. తాను లోకేశ్ తో కలిసి యువగళం పాదయాత్రలో సుదీర్ఘకాలం పాల్గొన్నామని, నేడు రాజధానిలో శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటులో రాకేశ్ పాత్ర ఎంతో ఉందన్నారు.
కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు అత్తులూరి సుబ్బు, ఐనవోలు సాంబశివరావు, కొత్త కోటేశ్వరరావు , రాచమల్లు సూర్యారావు, కనమర్లపూడి రమేష్, అమరా మణి కుమార్, గుర్రం సాంబశివరావు , చెవూరి కృష్ణమూర్తి, మమ్మీ డాడీ శ్రీను, రాచుమల్లు బద్రి, కొత్తూరి ప్రదీప్, గుప్తా, మద్ది అప్పారావు, కొలిశెట్టి రంగా, అమరా రమాదేవి, కొత్త కుమారి, కనమర్లపూడి లక్ష్మీ తిరుమల, కూనల ప్రమీల, కాకరపర్తి రజనీ, ఆర్యవైశ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# సుబ్బాయమ్మపార్థివ దేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ .





నరసరావుపేట అక్షర విజేత
తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు, నరసరావుపేట వాస్తవ్యులు నార్ల మారుతి తల్లి సుబ్బాయమ్మ ఈరోజు వేకువజామున కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకొని నరసరావుపేట పట్టణంలోని వారి స్వగృహమునందు ఉన్న వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ .

# గడిపూడి పూర్ణచంద్రరావు కటారి మరియుపెద్ద కొండమ్మ పరామర్శించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ..





చిలకలూరిపేట అక్షర విజేత
చిలకలూరిపేట పట్టణం, 38వ వార్డ్ కి చెందిన గడిపూడి పూర్ణ చంద్రరావు మరియు కటారి పెద్ద కొండమ్మ ఇటీవల స్వర్గస్తులయ్యారు, ఈరోజు పోలిరెడ్డిపాలెం, మథర్ థెరిసా కాలనీ లోని వారి నివాసాల నందు జరుగుచున్న వారి పెద్దకర్మ కార్యక్రమాలకు హాజరై, వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులార్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు

# శబరిమల పంబ వద్ద తెలుగు అయ్యప్పలకు ఉచిత అన్న ప్రసాదాలు

**-అఖిల భారత అయ్యప్ప చిన్ముద్ర సేవా సంఘం ఆధ్వర్యంలో**

**-శ్రీ స్వామి అయ్యప్ప దీక్షాపరులు సీనియర్ నాయకులు తోట నగేష్ వీసం రామకృష్ణలకు ఘన సత్కారం**

పాయకరావుపేట,నక్కపల్లి (అక్షర విజేత) :
అఖిల భారత అయ్యప్ప చిన్ముద్ర సేవా సంఘం ఆధ్వర్యంలో శబరిమల పంపా వద్ద తెలుగు అయ్యప్ప భక్తుల%శీ%దరకీ ఉచిత అల్పాహారం,బిక్ష ఏర్పాటు చేస్తున్నట్లుఅఖిలభారత చిన్ముద్ర సేవా సంఘం అధ్యక్షులు,గురు స్వామి చంటి స్వామి తెలియజేశారు ఈ కార్యక్రమంలో భాగంగా మాలా ధారణతో 41 రోజుల పాటు శ్రీస్వామి అయ్యప్ప దీక్ష పూర్తి చేసుకుని ఆదివారం శబరిమల క్షేత్రంలో గల పంబ చేరుకున్న రాష్ట్ర జనసేన పార్టీ నాయకులు,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర కాపు కార్పొరేషన్ పూర్వ డైరెక్టర్ వీసం రామకృష్ణ ప్రభృతులకు లకు అక్కడ గల అఖిలభారతచిన్ముద్ర సేవా సంఘంఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా అఖిలభారతచిన్ముద్ర సేవా సంఘం అధ్యక్షులు,గురు స్వామి చంటి స్వామి ఆధ్వర్యంలోఆ సంఘం నిర్వాహకులుఅక్కడకు విచ్చేసిన రాష్ట్ర జనసేన పార్టీ నాయకులు,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర కాపు కార్పొరేషన్ పూర్వ డైరెక్టర్ వీసం రామకృష్ణ లకు జ్ఞాపికలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో తెలుగు అయ్యప్ప దీక్షాపరులు పలువురు పాల్గొన్నారు.





# వెంకన్న హుండీ నగదు లెక్కింపులో టీడీపీ కార్యకర్త చేతివాటం

అక్షర విజేత ఆత్రేయపురం
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ కొత్తపేట నియోజకవర్గం ఆత్రేయపురం మండలం లో వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో హుండీ నగదు లెక్కింపులో ఓ సేవకుడు చేతివాటం చూపించాడు. స్వామి వారి ఆలయంలో హుండీ లెక్కింపు కోసం రామచంద్రపురం మండలం వేగాయమ్మ పేటకు చెందిన వాసంశెట్టి శ్రీనివాసరావు వచ్చాడు.అనపర్తి మాణిక్యాంబ సమేత భీమేశ్వర సేవా సంఘం సభ్యుడిగా నగదు లెక్కింపులో శ్రీనివాసరావు పాల్గొన్నాడు.
అయితే భోజన విరామ సమయంలో 25000 తస్కరించి బయటికి వెళ్తుండగా గార్డులు పట్టుకున్నారు. దాంతో తన ద్విచక్ర వాహనం కూడా తనిఖీ చేశారు. అందులో కూడా మరో ముప్పై ఐదు వేలు నగదును సిబ్బంది గుర్తించారు. మొత్తం రూ. 60,000 హుండీ సొమ్మును శ్రీనివాసరావు దొంగతనం చేసినట్టు అధికారులు నిర్ధారించారు. అనంతరం వాడపల్లి ఆలయ ఈవో చక్రధర్ రావు శ్రీనివాసరావును పోలీసులకు అప్పగించారు. ఆలయ ఈవో ఫిర్యాదు మేరకు ఆత్రేయపురం పోలీసులు తనపై కేసు నమోదు చేశారు.హుండీ లెక్కింపులో చేతివాటానికి పాల్పడిన శ్రీనివాసరావు టిడిపి కార్యకర్తగా గుర్తింపుకార్తీక మాసంలో పంచారామ క్షేత్రమైన ద్రాక్షారామ భీమేశ్వర స్వామి దేవస్థానంలో నెలరోజుల కార్యక్రమాల పర్యవేక్షణకు మంత్రి సుభాష్ వేసిన అనధికార కమిటీలో సభ్యునిగా శ్రీనివాసరావు కొనసాగినట్టు సమాచారం.ప్రముఖ ఆలయాల హుండీలు లెక్కింపునకు సేవకునిగా శ్రీనివాసరావు వెళ్తున్నాడు.కాగా గతంలోనూ టిడిపి హయాంలో వాడపల్లి ఆలయంలో ట్రస్ట్ బోర్డు సభ్యుడు చేతివాటం ప్రదర్శించాడుదీనిపై కొత్తపేట కోర్టు వారు 14 రోజు రిమాండ్ విధించారు



# కాణిపాకం బోర్డు సభ్యురాలకు ఘనంగా సన్మానం.

రామకుప్పం. అక్షరవిజేత:-
కుప్పం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం ముఖ్యనేత వసంతమ్మ కాణిపాకం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యురాలుగా ప్రమాణ స్వీకారం సందర్భంగా ఆమెకు పలువురు కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నేతలు శుభాకాంక్షలు తెలిపి దృశ్యాలవులతో సన్మానించారు.కుప్పం మున్సిపల్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్ కుప్పం నియోజకవర్గ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి, రామకుప్పం మాజీ ఎంపీటీసీ సభ్యురాలు అలివేలు ఆదివారం ఉదయం కాణిపాకం చైర్మన్ క్యాంప్ ఆఫీసులో వసంతమ్మను ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా వసంతమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పెద్దలు తనపై నమ్మకం ఉంచి కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి సేవ చేయడానికి అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సామాన్య భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు అవకాశం కల్పించి కాణిపాక ఆలయ అభివృద్ధితో భక్తులలో ఆధ్యాత్మిక భావం పెంపొందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

